**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 30, 2017.**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

విశాఖపట్నంలోని హిందూస్థాన్ జింక్‌కు చెందిన స్థలాన్ని వేదాంత కంపెనీ అమ్మకానికి పెట్టడాన్ని ప్రభుత్వం అనుమతించరాదని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ రంగంలో పరిశ్రమ నెలకొల్పితే ఉపాధి పెరుగుతుందని, అభివృద్ధి జరుగుతుందని ఆశించి మింది, ములగాడ పరిసర గ్రామాల ప్రజలు 1971లో తమ భూములను ఇచ్చారు. అయితే గ్రామాల ప్రజల ఆశలు ఏమాత్రం నెరవేరలేదు. పైగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను వేదాంత కంపెనీకి ధారాదత్తం చేశారు. వారైనా ఆ కంపెనీని నడిపారా అంటే అదీ లేదు. దానిని మూసేసి ఉద్యోగులను ఇళ్ళకుపంపించారు. భూములను త్యాగం చేసిన గ్రామస్థులకు కాలుష్యం తప్ప ఏమీ దక్కలేదు.

ఏ ఉద్దేశం కోసం భూములను గ్రామస్తుల నుండి సేకరించారో అది నెరవేరనపుడు ఆ భూములు తిరిగి ఆ గ్రామస్థులకే ఇవ్వాలి. కాలుష్యాన్ని భరించిన మింది, ములగాడ గ్రామస్థులకు నష్టపరిహారం చెల్లించాలి. అలా గాక వేదాంత కంపెనీ ఆ భూములను అమ్ముకుని వందలకోట్ల లాభాన్ని పొందాలని చూస్తోంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించరాదని, మింది, ములగాడ గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి